2 లో..




పేద ఆర్యవైశ్య కుటుంబానికి అండగా స్వర్ణభారతి ట్రస్ట్

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 19 జనవరి 2026 పేజీలు : 14




## మద్యం షాపుల నియంత్రణ విషయంలో వెనక్కి తగ్గేదే లేదు

- మీ వ్యాపారం కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేయొద్దు
- నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెంచుతాం
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

2



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వర్సెస్

# వైన్ షాపులు

- సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు రోజులుగా వైన్ షాపులు బంద్ పెట్టి నిరసన
- షాపులు మధ్యాహ్నం ఒకటి గంటకు ఓపెన్.. రాత్రి 10 గంటలకు బంద్
- సిట్టింగ్ రూములు 6 గంటలకు ఓపెన్ 10 గంటలకు బంద్ పాటించాలన్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే రూల్స్ పాటించలేమంటూ బందు పాటిస్తున్న వైన్ షాపులు
- చౌటుప్పల్ మండలంలో పాటించని ఎమ్మెల్యే రూల్స్
- ఎక్సైజ్ శాఖకు తలనొప్పిగా మారిన ఎమ్మెల్యే రూల్స్

2 లో..




## తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన ఘనత ఎన్టీఆర్‌దే - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జనవరి 18,( ప్రజాజ్యోతి ):**

తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని నింపి, సంక్షేమ పాలన అందించిన ఘనత ఎన్టీఆర్ దేనని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సినిమా నటుడుగా, రాజకీయ నాయకుడిగా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. రాజకీయాల్లో కొత్త ఒరవ డిని తీసుకువచ్చి, పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా సంక్షేమం కోసం పాటుపడతా మన్నారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.





## కోదాడలో టూరిస్టుల పాలన.. షాడో ఎమ్మెల్యేల పెత్తనం

9 పేజీ

## నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్ కి ఘన సన్మానం




నాంపల్లి,జనవరి,18(ప్రజా జ్యోతి):తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి పట్టణానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ని హైదరాబాద్ లోని ఎల్బీనగర్ స్వాకుశాలీ భవన్లో పద్మశాలి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,మాజీ ఐఏఎస్ చిరంజీవులు ,తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయం మాజీ చైర్మన్ జెల్లా మార్కండేయ, తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్,మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నక్క రవీందర్, మరియు పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది.

# పేద ఆర్యవైశ్య కుటుంబానికి అండగా స్వర్ణభారతి ట్రస్ట్

### పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పరమావధిగా స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ తన ఉదారతను చాటుకుంది. ఇటీవల మృతి చెందిన టీ అమ్ముకునే నిరుపేద కుటుంబానికి చెందిన రావికింది సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ట్రస్ట్



సభ్యులు ముందుకొచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడి కుటుంబానికి 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో ఈ మొత్తాన్ని సేకరించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఉపాధ్యక్షులు యాదా శ్రీనివాసరావు,యధా సుధాకర్, ట్రస్ట్ సభ్యులు వెంపటి వెంకటరమణ,కొత్తూరి శ్రీనివాసరావు,వంగవేటి రంగారావు ,చిట్టిపోలు నారాయణ,దేవరశెట్టి శంకర్,బండారు శ్రీనివాసరావు ,పైడిమర్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల నియంత్రణ విషయంలో వెనక్కి తగ్గేదే లేదు

### మీ వ్యాపారం కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేయొద్దు

### నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెంచుతాం

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, జనవరి, 18,( ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గంలో కొనసాగుతున్న మద్యం షాపుల సమయపాలన లో మార్పు ఉండదని మరోమారు స్పష్టం చేశారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కలవడానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల సమయపాలన పై మద్య నియంత్రణపై వెనకడుగు వేయబోమని తేల్చి చెప్పారు మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఉదయం నుండి మద్యం అమ్మాలని తమ మైండ్ సెట్ మార్చుకోవాలని చెప్పారు నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో తాను తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూములలో అనుమతి ఉండాలన్నారు అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులు పెంచుతామని ఉదయమంతా పని చేసుకుని సాయంత్రం పూట మాత్రమే తాగేలా మార్పు తీసుకొస్తామని అన్నారు



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వర్సెస్ వైన్ షాపులు

### సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు రోజులుగా వైన్ షాపులు బంద్ పెట్టి నిరసన

### షాపులు మధ్యాహ్నం ఒకటి గంటకు ఓపెన్.. రాత్రి 10 గంటలకు బంద్

### సిట్టింగ్ రూములు 6 గంటలకు ఓపెన్ 10 గంటలకు బంద్ పాటించాలన్న ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే రూల్స్ పాటించలేమంటూ బందు పాటిస్తున్న వైన్ షాపులు

### చౌటుప్పల్ మండలంలో పాటించని ఎమ్మెల్యే రూల్స్

### ఎక్సైజ్ శాఖకు తలనొప్పిగా మారిన ఎమ్మెల్యే రూల్స్

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 18, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెడ్డికి వైన్ షాపులకు మధ్య “వారు కొనసాగుతున్నది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైన్ షాప్ లకు పెట్టిన రూల్స్ ను కొందరు పాటిస్తుండగా మరికొందరు తాము పాటించలేమంటూ షాపులను బందు చేసి ప్రభుత్వానికి నిరసనను వ్యక్తపరుస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని మూడు వైన్ షాపులను గత రెండు రోజులుగా యజమానులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూల్స్ ప్రకారం తాము షాపులను నడిపించలేమంటూ ఏకంగా షాపులనే బందు చేసి ప్రభుత్వానికి నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దీనితో ఆప్కారి శాఖకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పెట్టిన నియమ నిబంధనలు తలనొప్పిగా మారినట్లుగా భావిస్తున్నారు. ఆటు ప్రభుత్వం చెప్పిన రూల్స్ ప్రకారం షాపులు టెండర్ లో దక్కించుకున్న యజమానులకు ఇటు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి చెప్పలేక ఆప్కారి శాఖ అధికారులు చేతులెత్తేసినట్లుగా తెలుస్తుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నియమ నిబంధనలు పాటించాలని చెబుతుండడంతో ఆప్కారి శాఖ తో పాటు వైన్స్ యజమానులు తల పట్టుకుంటున్నట్లుగా తెలుస్తుంది. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో వైన్ షాపులు ఎమ్మెల్యే రూల్స్ ను పాటిస్తుండగా చౌటుప్పల్ మండలంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూల్స్ ను ఇంకా అమలు చేయడం లేదు. సంస్థాన్ నారాయణపురం మండలంలో వైన్ షాపుల యజమానులు నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం షాపు యజమానులకు టెండర్ సమయంలో ఇచ్చిన రూల్స్ కు వ్యతిరేకంగా మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులను మధ్యాహ్నం ఒంటిగంటకు ఓపెన్ చేసి రాత్రి 10 గంటలకు బంధు చేయాలని, సెట్టింగ్ రూములను సాయంత్రం ఆరు గంటలకు ఓపెన్ చేసి 10 గంటల వరకు నడిపించుకోవాలంటే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైన్స్ యజమానులకు సూచించారు. ఈ రూల్స్ ను కొన్ని మండలాలలో వైన్ షాపుల యజమానులు పాటిస్తుండగా సంస్థాన్ నారాయణపురం మండలంలో తాము పాటించలేమంటూ షాపులనే బంద్ పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు. చౌటుప్పల్ మండలంలో ఇంకా ఎమ్మెల్యే రూల్స్ ను అమలు చేయాలని ఒత్తిడి చేయకపోవడంతో ప్రజలు అక్కడ ఎందుకు ఇలాంటి రూల్స్ పాటించాలని చెప్పడం లేదని విమర్శలు వస్తున్నాయి. తాము లక్షలు వెచ్చించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లు దక్కించుకొని షాపులు నడిపిస్తున్నామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పెట్టే నిబంధనలతో తాము నష్టపోతున్నట్లుగా షాపుల యజమానులు ప్రభుత్వానికి నిరసనను వ్యక్తపరుస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో మూడు వైన్ షాపులు ప్రతిరోజు సుమారు 7 లక్షల వరకు మద్యాన్ని విక్రయిస్తున్నాయి.






విచ్చలవిడిగా మద్యం అమ్మకాన్ని నియంత్రించాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇలాంటి నిబంధనలు పెట్టినట్లుగా స్పష్టం చేస్తున్నారు. మరి ఆప్కారి శాఖ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూల్స్ ను వైన్స్ యజమానులతో పాటింప చేస్తారా లేదా అన్నది త్వరలో తేలనున్నది.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చండూరు జనవరి 18(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రాల్లో నిర్వహించిన ఒక కార్యక్రమానికి హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన చేతుల మీదుగా చండూరు విలేకర్ అబ్బరబోయిన రవి ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న చండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కురిమి ఓంకారం మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# రోడ్డును పునరుదింప చేయాలి



ఆలేరు జనవరి 18 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం రైల్వే గేటు నుండి పెంబర్తి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ వరకు ఆర్ అండ్ బి టి రోడ్డు నిర్మాణం కొరకు ఆదివారం నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు నిరసన దీక్షలో మాట్లాడుతూ గుండ్లగూడ రైల్వే గేట్ నుంచి పెంబర్తి రైల్వే గేట్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంగా మారి వారం రోజులలో ఒక ప్రమాదం జరుగుతుంది వర్షాకాలంలో మాత్రం రోడ్డుపై వెళ్లడం చాలా కష్టం అవుతుంది గుంతలు ఏర్పడడం లేదు నీళ్లు నిలవడం మూలంగా గత 15 సంవత్సరాల నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగి నుంచి ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ రోడ్డు గుండ్లగూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలకు అనుసంధానమై ఉండడం మూలంగా ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంది. పై నాలుగు గ్రామాల ప్రజలు దాదాపు 8,000 మంది ఆలేరుకు జనగామకు హాస్పటల్ కు మరియు నిత్యవసరాల కోసం గాని వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాలేజీకి వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు . మరియు గుండ్లగూడెం రైల్వే గేటు మూలంగా రైల్ గేటు పడిందంటే మూడు రైళ్లు వెళ్లే వరకు దాదాపు 20 నిమిషాల సమయం బట్టి ఆలేరుకు రావడానికి చాలా ఇబ్బందిగా ఉంది కావున రైల్వే గేటు స్థానంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఈ గేటు బారి నుండి ఈ నాలుగు గ్రామాల ప్రజలను విముక్తి చేయాలని తెలిపారు బీటీ రోడ్డు పునర్నిర్మాణం అయ్యేవరకు ప్రతి గ్రామం నుండి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.రేపు నిరసన తెలపడానికి గుండ్లగూడెం శివలాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా అఖిలపక్షం నాయకులు గ్రామ పెద్దలు ప్రముఖులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ లంబాడాకుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్ ,మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్ , సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్లు రాజు నాయక్ ,రవి నాయక్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామ్ నాయక్ ,బింగి నరేష్ ,మాద్దు సంతోష్ ,లక్కాకుల పెంటయ్య ,ఇసాక్ ,కిరణ్ నాయక్ ,రామ్జి నాయక్ ,రవి, సంతోష్ ,నరేష్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి

ఆలేరు జనవరి 18 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని స్థానిక రైల్వే గేటు వద్ద టిడిపి మండల అధ్యక్షులు మల్ రెడ్డి సామిరెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భోగ సంతోష్ ,వర్ధమాన్ వెంకటేష్, కుడికల రాహుల్ తదితరు పాల్గొన్నారు.



# ఆలేరుకు చేసింది ఏమీ లేదు

**బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి**

**అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా తట్టెడు మన్ను తీయలేదు**

**మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి**





ఆలేరు జనవరి 18( ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆలేరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే ఆశావాహులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లకు టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆలేరులో తట్టెడు మన్ను కూడా తీయలేదన్నారు. ఆలేరు లో కోటి రూపాయలతో క్యాంప్ ఆఫీస్ నిర్మాణం చేపడితే అందులోకి ఒకరోజు కూడా ఉండి ఓటర్లను స్థానిక ఎమ్మెల్యే కలవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే భూముల సమస్యలు పరిష్కరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూపించి ఓటు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ వైస్ చైర్మన్ మోరుగాడి మాధవి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన ప్రజాపతి రాజకీయ చైతన్యానికి నాంది

**తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు ఘనంగా నిర్వహణ**



మోత్కూరు జనవరి 18 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కుమ్మరి--శాలివాహన--ప్రజాపతి కులానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధుల గౌరవార్థం తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు ఘనంగా జరిగింది. హైదరాబాద్ నగరంలోని నాగోల్ అల్కాపురి -- స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పనకబండ గ్రామం ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, దాచారం గ్రామం వార్డ్ మెంబర్ మారుపాకల నరేష్, చేతరాశి దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ బీజేపీ ఎంపీ దినేష్ భాయ్ అన్నవాడియ, ఉత్తరప్రదేశ్ బీజేపీ మంత్రి దారంవీర్ ప్రజాపతి, కర్ణాటక -- అఖిల భారత కుంభర మహాసభ నేషనల్ ప్రెసిడెంట్ శివకుమార్ చౌడశెట్టి, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ నాయకులు నిడిగొండ నరేష్, అతిథులుగా హాజరై, ప్రజాప్రతినిధులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సదస్సు ద్వారా కుమ్మరి--శాలివాహన--ప్రజాపతి సమాజంలో రాజకీయ చైతన్యం మరింత బలపడాలని, భవిష్యత్‌లో సమాజానికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారిపై కారు బోల్తా తప్పిన పెను ప్రమాదం

**కోదాడ మండలం ద్వారకుంట వద్ద జాతీయ రహదారిపై కార్ పాల్టీ...**

**ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలు...**

**గాయపడిన వారిని అంబులెన్స్ ఆసుపత్రికి తరలింపు...**

కోదాడ రూరల్. జనవరి 18 ( ప్రజాజ్యోతి)

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామం వద్ద జాతీయ



రహదారి పై సంక్రాంతి పండుగ ముగించుకొని విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో హైదరాబాదు వెళ్తున్న సందర్భంగా రోడ్డుపై ట్రాఫిక్ అధికంగా ఉండడంతో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. గాయపడిన వారిని వెంటనే అంబులెన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారి వివరాలు తెలియాల్సి ఉంది.



# విద్యార్థినీ లు ఆత్మ విశ్వాసం తో చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలి

## నోముల భారతమ్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు



ఆలేరు జనవరి 18( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం లోని ఎ= జూనియర్ కళాశాల లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముగ్గులపోటీ న్యాయ నిర్ణేతగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నోముల భారతమ్మ,వడ్డెమాను రాణి గారు వచ్చి ముగ్గుల పోటీ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు ఈ సందర్భంగా నోముల భారతమ్మ గారు విద్యార్థులు వేసిన ముగ్గులను చూసి వారు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు మహిళల లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ముగ్గులు ఎంత తోడ్పడుతాయని అన్నారు ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థిని లు ప్రత్యేక శ్రద్ధ తో ఆత్మ విశ్వాసం తో చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలి అని ప్రస్తుతం ఉన్న ఇంటర్నెట్ ను విద్యకు ఉపయోగ పడేలా వినియోగించాలని ఇంటర్నెట్ వల్ల చదువుపై నిర్లక్ష్యం లేకుండ జాగ్రత్తపడాలని రానున్న కాలంలో మహిళలే ఎక్కువ ఉద్యోగాలు సాధించి సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు వెళ్లినప్పుడే ఈ దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని సమాజంలో మహిళలపై ఉన్న వివక్షతను ఎదిరిస్తూ నిరంతరం ధైర్యంగా ముందుకు వెళ్లి తమ జీవితాలతో పాటుగా దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప ,ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పుట్టల సాగర్ ,కార్యదర్శి కాసుల నరేష్ ,ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ ,సభ్యులు కంతి రాజ్ కుమార్ నాని కళాశాల అధ్యాపకులు ఉప్పలి రాజు, పరుశరాములు, మానస, మధుసూధన్, కమలాకర్, సునంద,వీరచారీ, ఉప్పాచారీ, క్రిష్ణ కుమార్,రమేష్, , ఇందిర,జాస్మిన్, సుబాష్ సింధు, నర్మద ముగ్గులు వేసిన విద్యార్థినులు పబ్బోజు మమత ,జంగ ప్రవళిక ఆలేటి రంజిత కొండోజు శృతి మీడిదొడ్డి భార్గవి కొమ్మరాజుల దీక్షిత పర్రె ప్రణీత శ్యామల సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది

బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల లింగస్వామి



ఆలేరు జనవరి 18 (ప్రజా జ్యోతి)

ముందు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ పోటీ చేస్తుందని పట్టణ కేంద్రాలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ప్రజల గొంతుగా మారుతామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల లింగస్వామి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరులో ఉన్న సమస్యలను పారదలుతామని వివరణ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకెళ్తామని బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం టికెట్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హాలియా,జనవరి18(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో 2000-03 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ బిఎస్సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.22 సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులు కలసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి తీపి జ్ఞాపకాలను,కళాశాల మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను పిలిచి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పంతోనే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ సామాజిక వర్గాల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతమైన ఉత్తమ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని జీవితంలో ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలని సూచించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారితో పాటు పదిమందికి ఉపాధిని కల్పిస్తూ స్వశక్తితో ముందుకు రాణిస్తున్న విద్యార్థులను వారు అభినందించి ఆశీర్వదించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులకు తీపి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల లక్ష్మారెడ్డి,పేలపూడి బాలకృష్ణ, ఉన్నం శీను బాబు,మనాది రవీందర్,ఉడుతూరి నాగిరెడ్డి, అమరేందర్,విజయ్ సత్యనారాయణ,సోమిరెడ్డి లతోపాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరిసనగండ్ల శంకర్, సైదులు,జనార్దన్ రెడ్డి, నాగేశ్వరరావు,నాగరాజు,శ్రీను, సరిత,జానకమ్మ,సంతోషి,వసంత సరస్వతి,అరుంధతి,కల్పనా సంధ్యా,రాణి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి .

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం, జనవరి 18, ప్రజా జ్యోతి:

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మేరాజుద్దిన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి, మంచి క్రీడాకారులుగా ఎదగాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించిన వైవిఆర్ యువసేన సభ్యులను, బహుమతి దాతలను అభినందించారు. ప్రథమ బహుమతి కృష్ణానగర్ టీమ్, ద్వితీయ బహుమతి డివిఎంసిసి నడిగూడెం, తృతీయ బహుమతి వై వి ఆర్ యువసేన నడిగూడెంలకు దాతలు బహుమతులను నగదుతో పాటు షీల్డ్ లను అందజేశారు. కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,మొదటి బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,ద్వితీయ బహుమతి దాత, పసుపులేటి శ్రీనివాస్,తృతీయ బహుమతి ధాత ఎలుగూరి కిరణ్, బెస్ట్ బహుమతి దాత గడ్డం కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,బాణాల నాగరాజ్,పల్లా వెంకటరెడ్డి, ఆసిఫ్,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, కాసాని మాధవి గోపి నాథ్, నీటి సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు,పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఇంతియాజ్, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

నాంపల్లి,జనవరి,18(ప్రజా జ్యోతి)

:మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను బీజేపీ రాష్ట్ర నాయకులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ప్రశాంతత, ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లపురాజుపల్లి సర్పంచ్ మంటిపల్లి శ్రీశైలం, నాంపల్లి ఉపసర్పంచ్ పానగంటి వెంకటయ్య, పోగుల వెంకట్ రెడ్డి, గిరిబాబు, కామిశెట్టి నాగరాజు, ఈశ్వర్, ఆర్గనైజర్స్ శ్రీకాంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ లో ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఒక వ్యక్తి కాదని మహోన్నతమైన శక్తి అని అన్నారు.సినీ, రాజకీయ రంగంలో మకుటం లేని మహనీయునిగా వెలుగొందారని, తెలుగువారి ఆత్మగౌరానికి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.టీడీపీని ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని కొనియాడారు.ఆయన హయాంలో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు.ప్రజలకు రాజకీయ చైతన్యం పెంపొందేలా చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుల వెంకన్న,చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వెంకన్న,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు,సూర్యాపేట రూరల్ అధ్యక్షులు నకిరికంటి ఉపేందర్,ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు లింగయ్య,ఎన్టీఆర్ అభిమాని పోలోజు రామాచారి,నాయకులు గోవిందాచారి,గుంటి కృష్ణ,బాణాల రాము తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం





**భూదాన్ పోచంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి)**

తెలుగు భాష సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నాగ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 108 మంది కవులు పాల్గొని తమ కవితా పఠనాలతో సభికులను రంజింపజేశారు. భూదాన్ పోచంపల్లి మండలం నుంచి వద్దేపల్లి రాజేశ్వర్, డాక్టర్ పాండాల మహేశ్వర్ కవితలతో ఆకట్టుకున్నారు. అనంతరం కవులకు శాలువాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష సమితి అధ్యక్షులు బడేసాబ్ కుసుమ రాధాకృష్ణ, యాదాద్రి దేవస్థానం పురోహితులు అరుంధతీ రంగాచార్య, పాలడుగు నాగయ్య కళా పీఠం అధ్యక్షురాలు సరోజినీ దేవి, ఎడ్ల కల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

### మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సూర్యాపేటలో బీజేపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల విజయ సంకల్ప సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ తో కలిసి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం కమిటీని వేసినట్లు తెలిపారు.సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను కమిటీకి ఇవ్వాలని అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 వార్డులలో వార్డు కమిటీలు వేయాలని, పార్టీ కార్యాలయాలు ప్రారంభం చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి ప్రచారం చేయాలని పేర్కొన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలకు జిల్లా స్థాయి నాయకులను వార్డులలో ఇంచార్జ్ లుగా నియమిస్తున్నట్లు తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రేషన్ బియ్యం పంపిణీ, గ్రామాలలో రోడ్ల నిర్మాణం, పట్టణంలో అమృత్ పథకం ద్వారా పార్కులను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇస్తుందని తెలిపారు.జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు.సూర్యాపేటకు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని,త్వరలోనే రైల్వే లైన్ పనులు జరుగుతాయని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కోసం కేంద్రం నిధులు సమకూరుస్తుందని చెప్పారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధిపై వార్డులలో ప్రచారం చేయాలని,సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని అన్నారు.బీజేపీ నాయకులు కలిసిమెలిసి పనిచేసి సూర్యాపేట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు కర్నాటి కిషన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, జనవరి 18 ( ప్రజా జ్యోతి ):**

మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు చౌటుప్పల్‌లో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో పబ్బు రాజు గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గజమాలతో సత్కరించి ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లారు .అక్కడ రాజు గౌడ్ తో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా క్యాంపు కార్యాలయానికి చేరుకొని పూల బొకేలు అందించి రాజు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జన్మదిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన సోలో సాయి



నార్కట్ పల్లి, జనవరి 18 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాకని గూడెం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ కి చెందిన యువనాయకులు గుండెబోయిన సాయి తేజ యాదవ్ జన్మదిన సందర్భంగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జన్మదిన సందర్భంగా గుండెబోయిన సాయి తేజ నీ శాలువాలతో సన్మానించి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉశయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, వల్కి శంకరయ్య, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ఘన సన్మానం

## గౌడ కులస్తులు ఐక్యంగా ఉండాలి

## గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ





సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39మంది గౌడ కుల గ్రామ సర్పంచులను ఘనంగా సన్మానించి మాట్లాడారు.పాలకులు బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.మద్యం దుకాణాలన్నింటిని గౌడ కులస్తులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశగాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు, మెంచ్ కనకమల్లు గౌడ్,పులుసు సాయిబాబా గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్,తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క.రమేష్ గౌడ్, లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్,సుదగాని నాగేశ్వరరావు గౌడ్,పులుసు వెంకటయ్య గౌడ్,రేసు శ్రీనివాస్ గౌడ్ కక్కిరేణి నాగయ్య గౌడ్,శనగాని వెంకన్న,గౌడ్ గుణగంటి వెంకన్న గౌడ్,బెల్లంకొండ శ్యామ్ గౌడ్,చీకూరి అనిల్ గౌడ్,మహిళా నాయకురాలు రాంబాయి,అల్లాడి పద్మావతి,తండ పద్మ,దంతూరి అంజలి,భూపతి స్వరూప,కవిత, హేమలత,గౌడ జర్నలిస్టులు గునగంటి సురేష్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్,ఉయ్యాల నర్సయ్య గౌడ్,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,గుడిపూడి రామకృష్ణ గౌడ్,కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):**

తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ అభిమానులు పెద్దిరెడ్డి రాజా అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గణేష్ చౌరస్తా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగు సినీ నటులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.మొదటగా బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన నాయకులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు షఫీ ఉల్లా, నేరెళ్ల మధు గౌడ్, సగరపు ప్రసాద్, కళ్యాణ చక్రవర్తి, కొండగడుపుల సూరయ్య, జితేందర్, బత్తుల వెంకటయ్య, ఉపేందర్, పోలోజు రామాచారి,గోపగాని గిరి గౌడ్,వెంకటనారాయణ, కృష్ణ,రాజేష్,మధు,శ్రీను,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆసుపత్రి లోచికిత్స పొందుతున్న ఉద్యమకారుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, జనవరి 18,( ప్రజాజ్యోతి ):**

నిడమానూర్ మండల ఎస్సై వేధింపులు తాళలేక విషం తీసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఉద్యమకారుడు ఉన్నం విజయ్ భాస్కర్ ను ఆదివారం స్థానిక సంస్థల నల్లగొండ జిల్లా ఎమ్మెల్సి మంకెన చిన కోటి రెడ్డి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ లు పరామర్శించారు.విజయ భాస్కర్ ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుస్కొని, ఒకవేళ మెరుగైన చికిత్స అవసరం అయితే హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి మారుద్దామని ఇక్కడి వైద్యులను ఆరోగ్యం పట్ల అడిగి ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం లో రోజు రోజుకి పోలిసుల అరాచకాలు ఎక్కువవు తున్నాయని కాంగ్రెస్ పార్టీ గ్రామా స్థాయి లీడర్లు ఫోన్ లో ఆదేశిస్తే తమ పార్టీ వాళ్ళను స్టేషన్ కూ పిలిపించి బయబ్రాంతు లకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పుడు విజయ భాస్కర్ పరిస్థితి కుడా అంతే ఉందన్నారు. అయన మీద ఎటువంటి కేసులు లేకున్నా, రోజు స్టేషన్ కూ రమ్మని ఉదయం నుంచి సాయంత్రందాక స్టేషన్ లో కూర్చో పెట్టి బూతులు తిడుతూ,హింసిస్తున్నారని ఆరోపించారు. అది తట్టుకోలేక అతను ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు తెలిపారు. తక్షణమే పోలీసులు ఇటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు . కాంగ్రెస్ అండ చూసుకొని అధికారులు రెచ్చిపోతే ప్రజా ఆగ్రహానికి గురవుతారని హెచ్చరిం చారు. విజయ భాస్కర్ ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన నిడమనూరు ఎస్సై ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో డీసీసీబీ మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య,సత్యపాల్, ఎండి.షోయబ్,వింజం శ్రీధర్,బొల్లేపల్లి శ్రీనివాస్, ఎల్కశెట్టి రాము, దైద సత్యం, ఉన్నం ఈశ్వర్, తుమ్మల ఫణి కుమార్ తదితరులు ఉన్నారు.






# నూతన గౌడ కుల గ్రామ సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి)**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన నూతనంగా ఎన్నికైన గౌడ కుల సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమంలో సూర్యాపేట గౌడ జర్నలిస్టులు పలువురు సర్పంచ్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు వారిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని,పారదర్శకంగా పని చేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.ప్రభుత్వ



అభివృద్ధి,సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా కృషి చేసి గ్రామస్తులకు అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ జర్నలిస్టులు నేషనల్ కౌన్సిల్ మెంబర్ గునగంటి సురేష్ గౌడ్(వి6 రిపోర్టర్),రాగిరి మల్లేష్ గౌడ్( ఏబీఎన్),ఉయ్యాల నర్సయ్య గౌడ్ (మెట్రో),తండు వెంకటేష్ గౌడ్ (వార్త),దోసపాటి అజయ్ గౌడ్( ప్రజా జ్యోతి),గుడిపూడి రామకృష్ణ గౌడ్( బిగ్ టీవీ),కాటం గౌడ్ (యంగ్ ఇండియా) తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక

**టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య**

**గరిడేపల్లి,జనవరి 18(ప్రజా జ్యోతి):**

తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ అని మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని



ప్రపంచానికి చాటిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని అన్నారు.రాజకీయాల్లోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే ప్రజల హృదయాల ను గెలుచుకుని,పేదల పక్షపాతిగా పాలన సాగించారని గుర్తు చేశారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి,షేక్ మస్తాన్,పిట్ట బాబు,పశ్య సీతారాంరెడ్డి,జాలా నాగేశ్వరరావు, పాండు,మట్టయ్య, కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను,మాజీ ఎంపిటిసి గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, చంద్రశేఖర్,నలబోలు వెంకటరెడ్డి, గుండెబోయిన సైదులు,ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి,బొల్లగాని అంజి, వడ్డేపల్లి సైదులు,హుస్సేన్,ద ్స్తగిరి, పుల్లయ్య,ముత్తయ్య,కీతవారిగూడెంలో కొమ్మరాజు అంజి,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**మునగాల జనవరి 18 (ప్రజా జ్యోతి):--**

తెలుగుజాతి ఆత్మగౌరవకేతనం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, పేదల పెన్నిధి, బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం చేసిన సేవలు, బడుగు-బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా నడుచుకుంటామని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, పార్టీ పుట్టిన తెలంగాణ గడ్డపై మళ్లీ తెలుగుదేశం జెండాను రెపరెపలాడేలా ప్రయత్నిస్తామని ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల నాయకులు నాదెళ్ల గోపాలరావు, గోలి పూర్ణ శంకర్, బరాకత్ గూడెం గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య, గాడిపర్తి మోహన్ రావు, చలసాని మాధవరావు, జంగిలి గోపి, వేట అశోక్, మామిడి గురునాథం, షేక్ సైదా, కాజెల్లి శ్రీను, సైదులు, కుమార్, రంజిత్, అశోక్ రెడ్డి, శ్రీరాములు, గురవయ్య తదితరులు పాల్గొని అన్నగారికి నివాళులు అర్పించారు




# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ - యువనేత సిద్ధార్థ

**కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి, సేవా కార్యక్రమాలు**

మిర్యాలగూడ,జనవరి 18, ( ప్రజాజ్యోతి ): నటుడిగా, నాయకుడిగా మాజీ సి ఎం నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని డిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,



యువనేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం మిర్యాలగూడ కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మిర్యాలగూడ సాగర్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఎన్టీఆర్ చిరస్మరణీయుడని బడుగు బలహీన వర్గాలతో మమేకమై తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ల్లో రోగులకు, ఆశాజ్యోతి మానసిక వికలాంగుల స్కూల్లో బ్రెడ్ పండ్లు అందించారు. జ్యోతి హాస్పిటల్స్ లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తరాలు మారిన వన్నెతగ్గని తెలుగు తేజం ఎన్టీఆర్ అని అన్నారు. ఉమ్మడి




ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో నడిపించి, ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ దేఅని అన్నారు. ఆ మహానుభావుడు అడుగుజాడల్లో పయనించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ఈకార్యక్రమాలలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడి.రవికుమార్,డాక్టర్ ముచ్చా హర్ష, కమ్మవారి సంఘం నాయకులు పరిమి రామావతారం, వింజం శ్రీధర్, కూనల గోపాలకృష్ణ, జంపాల సురేష్, తుమ్మల ఫణికుమార్, గుర్రం వెంకటరత్నం, అబ్బూరి వరప్రసాద్, పూనాటి లక్ష్మీనారాయణ, రావులపల్లి శంకర్, అనపర్తి గంగాధర్, చిన్నం రమేష్, పచ్చ కిరణ్, పచ్చ రమేష్ , సాదినేని శ్రీనివాస్, బండారు శ్రీనివాస్,ఉన్నం బిక్షమయ్య,పోట్ల వెంకటేశ్వర్లు, ఉమా మహేశ్వర రావు,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే సేవకులను గెలిపించాలి

**పార్టీల మోసాలను ప్రజలు గుర్తించాలి**

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

మిర్యాలగూడ,జనవరి 18( ప్రజాజ్యోతి ) : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే, అందుబాటులో ఉండే ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు.ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ఓటర్లను ప్రలోభ పెట్టి డబ్బు, మద్యంతో మభ్యపెట్టి ప్రజలను మరిచిపోతారని అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఓటు చాలా విలువైందని, అన్ని రకాలుగా పరిశీలించి సరైన అభ్యర్థికి ఓటు వేస్తే వార్డుల్లో మంచి పాలన నడుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు ఇందిరమ్మ ఇండ్ల పేరిట దరఖాస్తులను పంపిణి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలోలబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లనుభయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా, రిజర్వేషన్ శాస్త్రీయ పద్ధతిలో లేదన్నారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో కలిసొచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ భావాలు కలిగిన వారికి మద్దతు ఇస్తామన్నారు. బలం ఉన్న అన్ని చోట్ల సీపీఎం పార్టీ పోటీచేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబానాయక్, సత్యనారాయణరావు, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం-- ములకలపల్లి రాములు

**మునగాల, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

2005లో యూపీఏ--1 ప్రభుత్వంలో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో 'జిరాంజీ' పథకాన్ని తీసుకురావడం పేదల వ్యతిరేక చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. ఆదివారం సాయంత్రం మునగాల మండల జాతాకు ఘన స్వాగతం పలికిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని విమర్శించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జాతాలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి మట్టపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానయ్య, వ్యవసాయ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సరికొండ నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిన్నెర వెంకన్న, గడ్డ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే మా లక్ష్యం

**తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు: కోడె వాసుదేవరావు**

**మోతె జనవరి 18(ప్రజాజ్యోతి):**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం మని మండల టి డి పి అధ్యక్షులు కోడె వాసు దేవరావు అన్నారు ఆదివారం మండల కేంద్రంలో టి డి పి మండల కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని టి డి పి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అన్న యన్ టి ఆర్ ఆశయాలు కొనసాగించేందుకు గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధికి ప్రజల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చెప్పారు ప్రజల అవసరాలను తీర్చేది కేవలం



తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తేల్చి చెప్పారు గ్రామ ప్రజలకు స్విట్స్ పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి అండెం సైదులు మండల ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య మండల తెలుగు యువత అధ్యక్షులు గిరిబాబు నాయకులు చింత రవి గొల్ల గోపుల నారాయణ డి నాగయ్య రాములు వెంకన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బాధితునికి ఆర్థిక సాయాన్ని అందించిన మల్లన్నగుడి యూత్

**నూతనకల్, జనవరి 18 ప్రజాజ్యోతి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన బాధితునికి యూత్ కమిటీ తరుఫును ఆర్థిక సయాన్ని అందించారు. వివరాల్లోకి వెళ్తే.. నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిని గుణగంటి పరమేష్ రెండు నెల క్రితం సొంత పనుల మీద మండల కేంద్రానికి తన ద్విచక్రవాహనంపై మండల కేంద్రానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ప్రమాదావశాత్తు లారీ కింద పడటంతో వెడమ కాలు నుజ్జునుజ్జవ్వడంతో వైద్యానికి సహకరించడం లేదని వైద్యులు కాలును తొలగించారు. దీంతో తన తోటి మిత్రులు మల్లన్నగుడి యూత్ తరుఫును పరమేష్ కు మెడిసిన్ కు ఆసరవుతాయని భావించి తమ వంతుగా రూ. 8వేలను ఆర్థిక సాయంగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఇటీవల సంక్రాంతి సందర్భంగా గ్రామంలో పెట్టిన కబడ్డీ పోటీలో పాల్గొని మొదటి బహుమతి గెలిచిన ప్రైజ్ మనీని తమ మిత్రునికి అందిస్తున్నట్టు తెలిపారు. పరమేష్ కు ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఆర్థికంగా తమ వంతు సహాయాన్ని అందిస్తామన్నారు. తమతోటి మిత్రుడు ఇలా కదలేని స్థితిలో ఉండటాన్ని చూసి తట్టుకోలేక పోతున్నామని, తోచినంతలో తనకు సాయాన్ని అందజేయడం తప్ప తాము చేసేదేమి లేదని దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు. పరమేష్ ను పరామర్శించి సహాయం అందించిన వారిలో బాణాల శివారెడ్డి, జటంగి బుజంగం, శ్రీరాం మహేష్, బిక్కి మహేష్, ఉప్పునూతుల మహేష్, పోలెపాక అరవింద్, బాణాల సుదీర్ రెడ్డి, బాణాల లోకేష్, పులుసు శ్రవణ్, పెద్దింటి వినయ్ రెడ్డి, బాణాల విజయ్ కృష్ణారెడ్డి, గుణగంటి లింగయ్య తదితరులు ఉన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ జండా దిమ్మలను కూల్చాలనడం దుర్మార్గం

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 18, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మలను కూల్చాలనడం దుర్మార్గమైన చర్యని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి పార్టీ జెండా దిమ్మలను కూల్చలనం అరాచకాన్ని సృష్టించడమేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి బహిరంగ సభలలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర డిజిపి ఈ విషయాన్ని పట్టించు కోవాలని ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి మాటలను చర్యలను గమనిస్తున్నారని యాదయ్య గౌడ్ హెచ్చరించారు.



# నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు ప్రజల కొరకే సేవ

**నాకు మంత్రి పదవిపై, డబ్బులపై వ్యామోహం లేదు**

**చండూరు మున్సిపాలిటీలో వీధిలైట్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చండూరు జనవరి 18(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం సాయంకాలం 30 కోట్ల వ్యయంతో రోడ్లు, వీధిలైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. వీధిలైట్ల ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతూ 2018లో రాష్ట్ర మొత్తం టిఆర్ఎస్ గాలి వీస్తున్న మునుగోడు ప్రజలు గుండెల్లో పెట్టుకొని నన్ను గెలిపించారు.నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు ప్రజల సేవ కొరకై పనిచేస్తానని తెలిపాడు. మునుగోడు అభివృద్ధికి నిధులు ఇస్తలేరని నిధులన్నీ సిరిసిల్లకు,సిద్ధిపేటకు తీసుకెళ్తున్నారని నేను అసెంబ్లీలో కొట్లాడితే నన్ను అసెంబ్లీ బయటకి పంపియడం జరిగింది.అదే సమయంలో నేను రాజీనామా చేయడం వల్ల మునుగోడులో ఉప ఎన్నికలు రావడం ఉప ఎన్నికల్లో నన్ను ఓడించడానికి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 100 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు వచ్చి ఇక్కడ పనిచేశారని, భారతదేశం మొత్తం చూసేలా ప్రభుత్వమే మునుగోడుకు దిగి వచ్చిందని నా రాజీనామా తోటే మునుగోడుకు అభివృద్ధికి నిధులు వచ్చాయని గుర్తు చేశాడు. చండూరు మున్సిపాలిటీలో 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల భవనం,ఐటిఐ భవనం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాట అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపాడు.నేను కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు నాకు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు,అయినా కానీ నాకు మంత్రి పదవిపై,డబ్బులపై ఎలాంటి వ్యామోహం లేదని మునుగోడు అభివృద్ధి మునుగోడు ప్రజల సమస్యలపై నిరంతరం నేను కొట్లాడుతూనే ఉంటానని తెలిపాడు.

# కోదాడలో టూరిస్ట్ ల పాలన.. షాడో ఎమ్మెల్యేల పెత్తనం

**గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసుల వ్యవహారంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిది ద్వంద్వ వైఖరి.**

**కోదాడలో మద్యం, మట్టి, గంజాయి మాఫియా విలయతాండవం.**

**కర్ల రాజేష్ ది ముమ్మాటికి పోలీసుల హత్యనే**

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా పోలీస్ స్టేషన్లు**

**పట్టణ సీఐ శివశంకర్ ను వెంటనే తొలగించాలి**

**ఉత్తమ్ దంపతులు అభివృద్ధిని గాలికి వదిలేసి, హెలికాప్టర్లలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు.**

**కోదాడ అభివృద్ధి పై చర్చకు సిద్ధం**

**విలేకరుల సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ**

**కోదాడ టౌన్, జనవరి 18( ప్రజా జ్యోతి):**


కోదాడ నియోజకవర్గంలో ప్రజాపాలన పూర్తిగా కనుమరుగై, టూరిస్టుల పాలన – షాడో ఎమ్మెల్యేల పెత్తనం కొనసాగుతోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం కోదాడలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల సమయంలో "ప్రజలే నా కుటుంబం" అంటూ 24 గంటలు కోదాడలోనే ఉంటానని చెప్పిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, గెలిచిన తర్వాత హైదరాబాద్, బెంగళూరు కేంద్రంగా పార్ట్‌టైమ్ రాజకీయాలు చేస్తు ప్రజలకు అందుబాటులో లేకుండా కోదాడ ప్రజలను అనాథగా వదిలేశారని విమర్శించారు.నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక 'షాడో ఎమ్మెల్యే' వ్యవస్థను ఏర్పాటు చేసి, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్ల రాజకీయాలు చేస్తున్నారని, దోచుకున్న డబ్బును హైదరాబాద్‌కు తరలిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కోదాడ నియోజకవర్గం కుక్కలు చింపిన విస్తరి గా మార్చారని అన్నారు.

కర్ల రాజేష్ మృతి -- ముమ్మాటికి పోలీసుల హత్యే

కర్ల రాజేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలను అణగదొక్కడానికి పోలీసుల వ్యవస్థను తొత్తులుగా మార్చుకొని యువకుల్ని చిత్రహింసలకు గురిచేసి హత్యకు కారకుడైన ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడడానికి పద్మావతి ప్రయత్నం ఎందుకు చేస్తుందో ఆ కుటుంబానికి సమాధానం చెప్పాలి. పోలీసు వ్యవస్థని పావుగా వాడుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని అక్కసుతోనే పోలీసుల పట్ల ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, అమాయకుల మీద కేసులు బనాయించే పోలీసుల పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉదాసీనంగా ఉంటూ వాళ్ళకి గిట్టని వాళ్ళ మీద అక్రమ కేసులు పెట్టించడానికి పోలీసులను వాడుకుంటున్నారని అన్నారు.ఈ సంఘటనకు పూర్తి బాధ్యత ఎస్సై సురేష్ రెడ్డిది అయితే దానికి మూల కారణం సూత్రధారి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నని అన్నారు.రాజేష్ కుటుంబానికి, లలితమ్మకు, ఎం ఆర్ పి ఎస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధి శూన్యం -- ఫోటోలు, ఫోజులు, అబద్ధాలే**

బీఆర్ఎస్ హయాంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తూ ?29 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శిలాఫలకం వేసి వెళ్లిందని, తట్టెడు మట్టి కూడా పోయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పట్టణంలో కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.బాలాజీ నగర్‌లో ?100 కోట్లతో 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిశీదని స్పష్టం చేశారు. పేదల కోసం కేవలం ?50 లక్షల మౌలిక వసతులు కూడా కల్పించలేని పాలకులు హెలికాప్టర్లలో తిరుగుతూ లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తున్నానని కోదాడ ప్రజలు నా పిల్లలు అనీ చెప్పుకుని తిరిగే స్థానిక ఎమ్మెల్యేకు ఈ 560 మంది ప్రజల బాధ కనబడతలేదని ప్రశ్నించారు. బాలాజీ నగర్‌లో పూర్తయిన ఇళ్లకు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.కిరాయి ఇళ్లలో ఉంటూ అనారోగ్యంతోనూ, వృద్ధాప్యం తో మృతిచెందితే ఇంటి యజమానులు ఆ మృతదేహాలు ఉంచుకునే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇల్లాను



లబ్ధిదారులకు అందించకపోవడానికి అసలు కారణమేమిటో ఆర్డీవో స్పష్టం చేయాల్సిందిగా కోరారు. 50 లక్షలు కేటాయించలేని అసమర్ధ ప్రభుత్వానికి తొత్తుగా మారి గత రెండు సంవత్సరాలుగా లబ్ధిదారులు ఎన్ని ధర్నాలు చేసినా వినతి పత్రాలు ఇచ్చిన నిరసన వ్యక్తం చేసిన సదుపాయాలు కల్పించకపోగా అమాయకులైన లబ్ధిదారుల మీద అకారణంగా పోలీసులతో ప్రజల మీద దాడి చేసే అధికారం ఎవరిచ్చారు అని ఆర్డిఓని ప్రశ్నించారు. మంజూరైన ఇండ్లని అర్హులైన లబ్ది లబ్ధిదారులకు రాకుండా ఆర్డిఓ అడ్డుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి ఇళ్లు నివాసయోగ్యంగా చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులపై ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరి**

పెద్ద చెరువు బాధితులకు గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఒకవైపు అధికారులతో నోటీసుల పై నోరు మెదపకుండా, మరోవైపు బాధితుల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌పై నిందలు వేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.బాధితులకు అండగా నిలిచి కోర్టుల్లో న్యాయపోరాటానికి ముందుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.న్యాయస్థానంలో కోదాడ రెవిన్యూ, మున్సిపల్ అధికారులు బాధితుల పక్షాన ఏమి సమాధానం ఇచ్చారో బహిర్గతం చేసి ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

మాఫియాల అడ్డాగా కోదాడ

కాంగ్రెస్ పాలనలో కోదాడలో
మద్యం మాఫియా
గంజాయి మాఫియా
ఇసుక మాఫియా
మట్టి మాఫియా
విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయని ఆరోపించారు.
సరిహద్దుల్లో మద్యం సిండికేట్లు, అర్ధరాత్రి ఇసుక లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు వాళ్ళ వాటాలతో సరిపెట్టుకుంటున్నారని విమర్శించారు.

**రౌడీకి ఖాకీ చొక్కా తొడిగిన చందంగా పట్టణ సీఐ వ్యవహారం**

కోదాడ పట్టణ సీఐ శివశంకర్ వ్యవహార శైలి రౌడీకి ఖాకీ చొక్కా వేసినా మాదిరిగా ఉందని, అధికార పార్టీకి తొత్తుగా మారి పోలీస్ స్టేషన్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చారని ఆరోపించారు. సిఐ కనుసన్నలలో మద్యం మాఫియా, ఇసుక మాఫియా యదేచ్ఛగా నడుస్తుందని వైన్స్ షాపుల వద్ద నెలవారీ మామూళ్లు కూడా వసూళ్లు చేస్తున్నారని అన్నారు.ఇసుక మాఫియా వసూళ్ల వాటాల వ్యవహారంపై ఇతనిపై ప్రధాన పత్రికల్లో పతాక శీర్షికల్లో తాటికాయశీత అక్షరాలతో వార్తలు వచ్చినా అధికారులు మాత్రం అసలు దొంగ సీఐనీ వదిలిపెట్టి చిన్న స్థాయి ఉద్యోగుల మీద చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సిఐగత చరిత్రంతా అవినీతిమయమని, ఈయన సంబంధం లేని విషయాల్లో బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఈ బెదిరింపులను సహించేది లేదని హెచ్చరించారు. ఈ సిఐ రాబోయే కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడే అవకాశం ఉందని ఈయన్ని వెంటనే ఇక్కడినుండి తొలగించాలని జిల్లా ఎస్పీనీ కోరారు.

**కోదాడ అభివృద్ధి పై చర్చకు సిద్ధం**

కోదాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందదని అన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్మించిన మాదారం, సింగారం, శాంతినగర్ ఎత్తిపోతల పథకాలు ఇప్పుడు కనీసం ఉపయోగంలో లేకుండా పోయాయని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో కోదాడ అభివృద్ధి పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఎద్దేవ చేశారు.కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పై తాను చర్చకు సిద్ధమని అందుకు ఉత్తమ్ దంపతులలో ఎవరు వస్తారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.కోదాడ ప్రజలకు ఏ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో నిరంతరం ఎండగడుతూ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# మద్య మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం -ఎస్ఐ. ప్రవీణ్ కుమార్




**మునగాల జనవరి 18 ప్రజా జ్యోతి**

అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మునగాల పోలీసులు ఆధ్వర్యంలో ఆదివారం ముద్దుల చెరువు జాతీయ రహదారిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

# వాసవి క్లబ్ ల సామాజిక సేవలు అభినందనీయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి)**

:వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104ఏ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ అన్నారు.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104 ఎ రీజియన్ 6 లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ఈసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమారుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు, మౌని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం




ఆదివారం సూర్యాపేట కొత్త బస్టాండ్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, ఐఈసి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్, గుండా శ్రీదేవి, ఐపిసిలు కలకోట లక్ష్మయ్య , రీజయన్ ఆర్సీ జూలకంటి నాగరాజు, రీజియన్ సెక్రటరీ కలకోట అనిత, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ద శ్రవణ్ కుమార్ గుప్త, సెక్రటరీ చల్లా నాగరాజు పాల్గొన్నారు.

# తోటి మిత్రునికి ఆర్థిక సాయాన్ని అందించిన గణేష్ యూత్ కమిటీ

**నూతనకల్ జనవరి 18 ప్రజాజ్యోతి:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన బాధితునికి యూత్ కమిటీ తరుఫును ఆర్థిక సయాన్ని అందించారు. వివరాల్లోకి వెళ్తే.. నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిని గుణగంటి పరమేష్ రెండు నెల క్రితం సొంత పనుల మీద మండల కేంద్రానికి తన ద్విచక్రవాహనంపై మండల కేంద్రానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ప్రమాదావశాత్తు లారీ కింద పడటంతో వెడమ కాలు నుజ్జునుజ్జవ్వడంతో వైద్యానికి సహకరించడం లేదని వైద్యులు కాలును తొలగించారు. దీంతో తన తోటి మిత్రులు గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పరమేష్ కు మెడిసిన్ కు అవసరం అవుతాయని భావించి తమ వంతుగా రూ. 11500 వేలను ఆర్థిక సాయంగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. పరమేష్ కు ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఆర్థికంగా తమ వంతు సహాయాన్ని అందిస్తామన్నారు. తమతోటి మిత్రుడు ఇలా కదలేని స్థితిలో ఉండటాన్ని చూసి తట్టుకోలేక పోతున్నామని, తోచినంతలో తనకు సాయాన్ని అందజేయడం తప్ప తాము చేసేదేమి లేదని దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు. పరమేష్ ను పరామర్శించి సహాయం అందించిన వారిలో పులుసు నవీన్, బిక్కి మల్లేష్, కూసు మహేష్, బిక్కి హేమంత్, పులుసు గోపి, శంకరాచారి, పులుసు శంకర్, గునగంటి రాజేష్, తొట్ల ఆనంద్, కూసు ప్రవీణ్, జీవన్ రాంబాబు, పులుసు మహేందర్, తోట్ల అన్వేష్, మందడి రవికాంత్, కోసు ఉపేందర్, కొత్తపెల్లి కరుణాకర్, తోట్ల హరీష్ పులుసు భరత్ తుడిమిల్ల అశోక్ తదితరులు ఉన్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపుతో కలకలం

**ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళుతుండగా లక్నోకు మళ్లింపు**

**విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై బెదిరింపు నోట్**

**ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడి**

**బాంబ్ స్క్వాడ్‌తో విమానంలో విస్తృత తనిఖీలు**

హైద్రాబాద్

ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు.వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6ఇ-6650 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్డోగ్రాకు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు చేతితో రాసిన బెదిరింపు నోట్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ని ఉదయం 8:46 గంటలకు అప్రమత్తం చేశారు. అధికారుల సూచన మేరకు విమానాన్ని సమీపంలోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు.ఉదయం 9:17 గంటలకు విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. సమాచారం అందుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పందించింది. ప్రయాణికుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులకు తాత్కాలికంగా అసౌకర్యం కలగకుండా ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని సంస్థ ప్రతినిధి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్**

**కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం**

**ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి**

హైద్రాబాద్

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# 'గాజా శాంతి బోర్డు'లో సభ్యత్వంపై వివాదం..

హైద్రాబాద్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన 'గాజా బోర్డ్ ఆఫ్ పీస్ణఅబశ్రీశ్రీలో సభ్యత్వం పొందాలంటే దేశాలు 1 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 9,087 కోట్లు) చెల్లించాల్సి ఉంటుందంటూ వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ ఆరోపణలను వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ నివేదికలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, బోర్డులో చేరడానికి ఎలాంటి కనీస సభ్యత్వ రుసుము లేదని స్పష్టం చేసింది.బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ బోర్డుకు సంబంధించిన ముసాయిదా చార్టర్‌లో ఈ విషయం ప్రస్తావించారు.